GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 211 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : మార్చి 13-2024 | పేజీలు : 3

ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్:

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలని కోరుకుంటూ యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి ఘటనపై వివరణ ఇచ్చారు. "మా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలని కోరుకుంటూ యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశాం. దీనిలో భాగంగా కావాలనే చిన్నపీట మీద కూర్చున్నా. ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని శాసిస్తున్నా. మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నా. ఆత్మగౌరవంతో జీవించే మనిషిని. నన్ను ఎవరూ అవమానించలేదు. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నా. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి చేస్తాం. ఈ సంస్థ ఆదాయాన్ని కార్మికులకు, రాష్ట్ర ప్రజలకే చెందేలా చూస్తాం"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పరేడ్ గ్రౌండ్స్ లో మహిళా సదస్సు..

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మహిళలకు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ స్కీముల్లో మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి, గృహ లక్ష్మి పథకాలను ప్రారంభించి మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పకనే చెబుతున్నారు. నిన్న సోమవారం భద్రాచరంలో గృహ లక్ష్మి పథకాన్ని మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి ముడిపడి ఉందని రేవంత్ రెడ్డి చెబుతూ వచ్చారు. గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను లోటుపాట్లను సవరించి అవినీతికి తావు లేకుండా అర్హులైన వారికే ఈ ప్రయోజనాలు అందేలా తమ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు దానిని అమలు చేస్తూ మహిళా సంక్షేమం పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించారు. ఈ సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు పరేడ్ గ్రౌండ్సో మహిళా సదస్సు - 2024 సదస్సు నిర్వహిస్తున్నారు.

మరో రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ప్రారంభించిన ప్రధాని మోదీ

టీ మీడియా, మార్చి 12, ఢిల్లీ :

సికింద్రాబాద్-విశాఖ మధ్య ఇప్పటికే ఈ రైలు నడుస్తుండగా.. నేటి నుంచి మరొకటి అందుబాటులోకి వచ్చింది. దీంతో పాటు ద.మ. రైల్వే పరిధిలోని కొన్ని స్టేషన్లను కలుపుతూ కలబురగి-బెంగళూరు మార్గంలో కొత్త ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం పచ్చజెండా ఊపారు. వీటితో పాటు మొత్తం 10 వందేభారత్‌లను ప్రధాని నేడు వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో దేశంలో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 50 దాటడం విశేషం.

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.85వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు/ప్రారంభోత్సవాలు చేశారు. వీరిలో కొన్నింటిని జాతికి అంకితం చేశారు. దక్షిణమధ్య రైల్వే పరిధిలో 9 పీఎం గతిశక్తి కార్గో టెర్మినళ్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్ రెస్టారంట్లను ప్రధాని నేడు ప్రారంభించి జాతికి అంకితం చేశారు. కొల్లం-తిరుపతి మెయిల్ ఎక్స్‌ప్రెస్, పలు మార్గాల్లో రెండో లైను, మూడో లైను, గేజు మార్పిడి, బైపాస్ లైన్లను ప్రారంభించారు.

51కి చేరిన వందేభారత్‌లు.

సికింద్రాబాద్-విశాఖ, కలబురగి-బెంగళూరుతో పాటు లఖ్‌నవూ-దేహ్రాదూన్, పట్నా-లఖ్‌నవూ, న్యూ జల్‌పాయ్‌గుడి-పట్నా, పూరి-విశాఖపట్నం, రాంచీ-వారణాసి, ఖజురహో-ఢిల్లీ, అహ్మదాబాద్-ముంబయి, మైసూరు-చెన్నై మార్గాల్లో మొత్తం 10 రైళ్లను ప్రధాని నేడు ప్రారంభించారు. దీంతో దేశంలో మొత్తం వందేభారత్‌ల సంఖ్య 51కి చేరింది. ఇవి 45 మార్గాల్లో పరుగులు తీస్తున్నాయి. అత్యధికంగా ఢిల్లీ గమ్యస్థానానికి దేశంలోని పలు ప్రాంతాల నుంచి పది వందేభారత్‌లు అందుబాటులో ఉన్నాయి.

16 కార్పొరేషన్ల ఏర్పాటు

భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుల పై విచారణ

- సహాయ సంఘాలకు మార్కెటింగ్ బాధ్యతలు
- 2008 డిఎస్సి అభ్యర్థులకు ఉద్యోగాలు
- ఖాళేశ్వరం పై విచారణ కమిటీ

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల ముంగిట రాష్ట్రమంత్రి వర్గం సమావేశమైంది. సీఎం రేవంత్? రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్? సమావేశం ముగిసింది. రాష్ట్ర కేబినెట్‌లో తీసుకున్న పలు కీలక నిర్ణయాల వివరాలను మంత్రులు పొంగులేటి, పొన్నం, శ్రీధర్?బాబు మీడియాకు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల జారీకి రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. విశ్రాంత జడ్జి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో కాళేశ్వరంపై విచారణ కమిటీ వేసిన కేబినెట్, 100 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని కమిటీకి సూచించింది.భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులపై విచారణకు నిర్ణయం తీసుకున్న మంత్రివర్గం, విశ్రాంత జడ్జి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి నేతృత్వంలో విద్యుత్ ప్రాజెక్టులపై విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోళ్ల అంశంపైనా విచారణకు కేబినెట్ నిర్ణయించింది. మరికొన్ని గ్యారంటీలు అమలు చేయాలని నిర్ణయించిన కేబినెట్, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఆమోదం తెలిపింది. మొదటి విడతగా 4 లక్షల 56 వేల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది.అర్హులైనవారికి తెల్లకార్డులు ఇవ్వాలని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సహా 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ చుట్టూ జిల్లాల వారీగా స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఓఆర్ఆర్ చుట్టూ జిల్లాలవారీగా 25 నుంచి 30 ఎకరాల్లో అమ్ముకునే సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయించింది. 2008 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మినిమం టైం స్కేల్‌తో 2008 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేశామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల గైడ్లైన్స్ విడుదల

మహిళల పేరున ఇస్తారు

ఎంపీక లో జిల్లా ఇంచార్జి మంత్రుల ప్రమేయం

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇండ్ల గైడ్ లైన్స్ ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.మహిళ పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని గైడ్ లైన్స్ లో ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా ఇన్ చార్జ్ మంత్రిని సంప్రదించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. అలాగే ఆర్థిక సహాయం పంపిణీలో గ్రామ, మండల స్థాయిలో అధికారులను ఎంపిక చేస్తామని, లబ్ధిదారులను ఎంపిక చేసిన తరువాత గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో నిర్వహించే గ్రామ, వార్డ్ సభలో వెల్లడిస్తామని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఆరు గ్యారంటీల్లో భాగంగా సొంత జాగా ఉన్న వారికి 100 శాతం సబ్సిడీతో రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేస్తామని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ప్రజాపాలనలో వచ్చిన అప్లికేషన్లను పరిగణనలోకి తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కాగా, ఈ స్కీమ్ ను సోమవారం బూర్గంపాడులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రారంభించి పలువురు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

ఇవీ గైడ్లైన్స్

రేషన్ కార్డు ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు అర్హులు.

తొలి దశలో సొంత జాగా ఉన్న వారికి ప్రాధాన్యం.

లబ్ధిదారుడు గ్రామం లేదా అర్బన్ లోకల్ బాడీలో నివాసితుడై ఉండాలి. అద్దెకు ఉన్నవారు అర్హులే.

లబ్ధిదారుల ఎంపిక జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన కలెక్టర్లు ఫైనల్ చేస్తారు. గ్రామ పంచాయతీల జనాభాకు అనుగుణంగా ఎంపిక ఉంటుంది.

400 ఎస్ఎఫ్టీల విస్తీర్ణంలో ఆర్సీసీ పద్ధతిలో ఇండ్లు నిర్మించాలి.

లబ్ధిదారుల ఎంపిక తరువాత ఆ లిస్టును గ్రామ సభలు, పట్టణాల్లో అయితే వార్డు మీటింగ్లో ప్రవేశపెడతారు.

జిల్లా ఇన్చార్జ్ మంత్రిని సంప్రదించి

ఆ మంత్రి ఆమోదంతో తుది జాబితాను కలెక్టర్ ఫైనల్ చేస్తారు.

నాలుగు దశల్లో ఆర్థిక సాయం

బేస్మెంట్ లెవల్కు రూ.1 లక్ష

స్లాబ్ లెవల్కు రూ.1 లక్ష

స్లాబ్ పూర్తయిన తరువాత రూ.2 లక్షలు

ఇల్లు పూర్తయిన తరువాత రూ.1 లక్ష. కాగా జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమోదించిన హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఫండ్స్ రిలీజ్ చేసి ఆర్థిక సాయాన్ని డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) పద్ధతిలో ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ ద్వారా లబ్ధిదారులకు చెల్లిస్తారు.

తమ ప్రతి అడుగులోనూ అభివృద్ధే : సీఎం జగన్

టీ మీడియా, మార్చి 12, విజయవాడ:

ప్రతి అడుగులోనూ అభివృద్ధి అంటే ఇదీ అంటూ ప్రతి ఇంటికీ మంచి చేస్తూ అడుగులు వేయిస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. గతానికి ఇప్పటికీ తేడా గమనించమని కోరారు. విజయవాడ కనకదుర్గ వారధి వద్ద రూ.369కోట్లతో 2.26 కిలోమీటర్ల మేర నిర్మించిన ఇరిగేషన్ రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు మంగళవారం సీఎం ప్రారంభోత్సవం చేశారు. అలాగే విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ఆలోచన గతంలో ఎవరూ చేయలేదన్నారు. 12 లక్షల క్యూసెక్కుల

వరద వచ్చినా భయం లేదన్నారు. గోడ వెంబడి ఆహ్లాదకరమైన రివర్ ఫ్రంట్ పార్క్‌ను ఏర్పాటు చేశామని మోడ్రన్ ఎంట్రీ ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం, గ్రీనరీతో సుందరంగా పార్కును తీర్చిదిద్దామని తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంతో బెజవాడ వాసులకు కొత్త అనుభూతిని కలిగిస్తుందన్నారు. విజయవాడలో ఇప్పటికే రూ.400 కోట్లతో అంబేద్కర్ పార్క్‌ను ప్రారంభించామని ఆయన తెలిపారు.

అభివృద్ధి మంత్రం మాది :

ఏపీకి ఏమీ చేయని ప్రతి పక్షాలు తామే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నాయని మండిపడ్డారు. రెండు కరకట్ట గోడలు 5 వందల కోట్లతో కట్టామని, ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు నాలుగు మాటలు చెప్పడమే కానీ దానిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు.అది కేవలం మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరిగిందని, రివర్ ఫ్రంట్ పార్క్ ఏర్పాటు చేసామన్నారు.

31వేల మందికి పైగా హక్కు పట్టాలు :

విజయవాడ లో వివిధ కాలనీల్లో 31 వేల 866 కు పైగా పట్టాలను క్రమమబద్ధీకరిస్తూ సంపూర్ణ హక్కులు ఆ కుటుంబాలకు ఈ రోజు పట్టాలు ఇచ్చామన్నారు. 239 కోట్లతో సివరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసామన్నారు. అభివృద్ధిని ప్రతి అడుగులో చూపిస్తున్నామని చెప్పారు. ఏమి చేయని విపక్షాల వారు అభివృద్ధి.. అభివృద్ధి అంటారని ఆయన వ్యాఖ్యానించారు. వాలంటరీ వ్యవస్థ తో మంచి చేసే కార్యక్రమం కేవలం 58 నెలలుగా జరుగుతోందని అన్నారు, పార్క్ లకు కృష్ణమ్మ జలవిహార్ పేరు పెడుతున్నామని ఆయన తెలిపారు.

ధోనీ వారసుడు ఎవరు?

టి మీడియా, మార్చి 12 ,ఢిల్లీ:

ఐపీఎల్‌లో తిరుగులేని చెన్నై సూపర్ కింగ్స్ 17వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెట్టనుంది. ఆ జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన మహేంద్ర సింగ్ ధోనీ కి బహుశా ఇదే ఆఖరి సీజన్ కావొచ్చు. దాంతో, 'చెన్నై భావి కెప్టెన్ ఎవరు?' అనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఒక రోజు క్రిత సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడుఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మను ఎల్లో జెర్సీలో చూడాలని ఉంద'ని అతడు అన్నాడు. దాంతో, 'ధోనీ వారసుడు ఎవరు?' అనే ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పెట్టాలని సీఎస్కే నిర్ణయించుకుంది.

తాజాగా చెన్నై ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఒక యూట్యూబ్ షోలో మాట్లాడుతూ.. 'ధోనీ తర్వాత కెప్టెన్ ఎవరు? అనే విషయమై చర్చిస్తున్నాం. అయితే.. చెన్నై భావి సారథి ఎవరు? అనే విషయమై మా యజమాని ఎన్ శ్రీనివాసన్ఒక మేసెజ్ ఇచ్చాడు' అని వెల్లడించాడు.

ధోనీ, శ్రీనివాసన్ 'అవును.. సీఎస్కే కొత్త కెప్టెన్ గురించి అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో మా ఓనర్ శ్రీనివాసన్ స్పష్టంగా ఒకటే చెప్పాడు. సకెప్టన్, వైస్ కెప్టెన్ ఎవరు? అనే విషయాలు మాట్లాడొద్దు. ఆ అంశాన్ని కెప్టెన్, కోచ్‌లకు వదిలేద్దాం. వాళ్లు నిర్ణయం తీసుకొని నాకు చెప్తారు. ఆ మెసేజ్‌ను నేను మీ అందరికీ వెల్లడిస్తాను. అప్పటివరకూ అందరం మౌనంగా ఉందాం' అని శ్రీనివాసన్ అన్నారని విశ్వనాథన్ చెప్పుకొచ్చాడు.

జడేజాకు చాన్స్ ఉందా..?

ధోనీ తర్వాత చెన్నై జట్టులో అనుభవజ్ఞుడు ఎవరంటే అది రవీంద్ర జడేజానే. ఆల్‌రౌండర్‌గా చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న జడ్డూ.. నిరుడు ఫైనల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో జట్టుకు ఐదో ట్రోఫీ అందించాడు. దాంతో, సీఎస్కే భావి కెప్టెన్‌గా అతడే సరైనోడు అని కొందరు అంటున్నారు. కానీ, 2022లో జడేజా ఎంపికైంది; గాయపడ్డాడు. దాంతో, మేనేజ్‌మెంట్ మళ్లీ ధోనీకే పగ్గాలు అప్పగించింది.

రేసులో గైక్వాడ్

అయితే.. 17వ సీజన్‌తో మహీ భాయ్ రిటైర్మెంట్ ప్రకటించే చాన్స్ ఉంది. మరి సారథిగా జడేజాకు అవకాశం దక్కేనా? లేదంటే కుర్రాడు రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ ఇస్తారా? అని అభిమానులు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా 2024 ఎడిషన్ తర్వాతే సీఎస్కే యాజమాన్యం కొత్త కెప్టెన్ పేరు ప్రకటిస్తారని సమాచారం. ఐపీఎల్ 17వ సీజన్‌లో ధోనీ సేన టైటిల్ ఫేవరెట్‌గా అడుగుపెట్టనుంది. మార్చి 22న జరిగే తొలి పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సీఎస్కే తలపడనుంది.

కాంగ్రెస్, భారాస, మజ్లిస్ ఒక్కటే

కేంద్ర మంత్రి అమిత్ షా

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్:

తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామా. 400 ఎంపీ సీట్లను ఆయనకు కానుకగా ఇద్దామా.. అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.

"ప్రస్తుతం దేశంలో ఎక్కడికి వెళ్లినా మోదీ నామస్మరణే. మజ్లిస్ అజెండాతోనే కాంగ్రెస్, భారాస పనిచేస్తాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ భయపడుతోంది. కాంగ్రెస్, భారాస, మజ్లిస్.. మూడూ వారసత్వ పార్టీలే. అవి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తాయి. ఓబీసీల గురించి ఆ మూడు పార్టీలు ఎప్పుడైనా ఆలోచించాయా? కేవలం వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తాయి. కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయం. తెలంగాణ ప్రజలు భాజపాకు 12 ఎంపీ సీట్లు తగ్గకుండా ఇవ్వాలి. మోదీ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.6వేల చొప్పున వేస్తూ.. అండగా ఉంటోంది. వచ్చే ఐదేళ్లలో దేశమంతటా.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తాం. ఇప్పటికే 14 కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్ల యూపీఏ పాలనలో తెలంగాణకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మోదీ పాలనలో ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు వచ్చాయి. భాజపా ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు" అని వివరించారు.

ఆధార్‌అప్ డేట్ గడువు మరో మూడు నెలలు పొడిగింపు

టి మీడియా, మార్చి 12 ,న్యూ ఢిల్లీ : ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ఈనెల 14తో ముగియనుంది.. దీంతో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థస కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు.తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సిఎఎను తీసుకొచ్చారు

- కూనంనేని సాంబశివరావు

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్ :

ఎన్నికల కమిషనర్ రాజీనామా, ఎలక్టోరల్ బాండ్ చెంప పెట్టు లాంటి సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను అమలు చేసేందుకు మోదీ ప్రభుత్వం అకస్మాత్తుగా నోటిఫికేషన్ జారీ చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. సిఎఎ ద్వారా ప్రజలను దైనందిన సమస్యల నుంచి పక్కదారి పట్టించి మత ఆధారంగా భారత లౌకిక సమాజాన్ని విభజించి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. సిఎఎకు వ్యతిరేకంగా గతంలోనే దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయని, మైనారిటీలను దేశ ప్రధాన స్రవంతి నుంచి వేరు చేసి, ద్వితీయ శ్రేణులుగా మార్చే ప్రమాదకర ఎత్తుగడ ఇందులో ఇమిడి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సిఎఎను ఉపసంహరించుకోవాలని కూనంనేని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా, ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం బైటపడితే బీజేపీ బండారం బైటపడుతుందనే భయంతోనే సిఎఎను అకస్మాత్తుగా తెరైకి తెచ్చారని విమర్శించారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

తుది ఓటర్ల జాబిత ప్రకటన తర్వాత వచ్చిన కొత్త ఓటర్ నమోదు ఫారాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించేందుకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు. రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి రాజ్ వివరిస్తూ కొత్త ఓటర్లు వారాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. టుడే ఓటర్ జాబితా వినబడిన తర్వాత 21 సంవత్సరాల భయపడిన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుంటారని ఈ విషయంలో జాగ్రత్తగా దరఖాస్తులు పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. విఐపి ఓటర్లను గుర్తించి ఓటర్ జాబితాలో మార్కింగ్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సక్రమంగా అందే విధంగా వారి ఎఫెక్ట్ కార్డు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని సూచించారు.ఎన్నికల సిబ్బంది కి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. షెడ్యూల్ వేలబడిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తన మావళి పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాను నియంత్రించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. ప్రసంగిస్తూ ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తి కానున్న యువత ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకునే విధంగా సిప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ స్టేషన్లను స్వయంగా పరిశీలించి అన్ని మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నివేదిక ఇవ్వాల్సిందిగా తాసిల్దార్ లకు ఆదేశించారు. ఎక్కడైనా అగ్ జలరి పోలింగ్ స్టేషన్లో ఆవశ్యకత ఉన్నదా అనే విషయాలను తహసిల్దార్ లతో వివరాలు సేకరించారు. ఓటర్ జాబితాలో డూప్లికేట్ పేర్లు ఉంటే పరిశీలన అనంతరం తొలగించాలని సూచించారు. కొత్త ఓటర్లు ఏపీ కార్డులో పోస్టు ద్వారా పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,శవనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు రెవిన్యూ కలెక్టర్ నాగేష్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ పద్మావతి, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం

- వహిస్తున్న పాలకులు, అధికారులు
- మౌలిక వసతులు కల్పించకపోతే అమరణ దీక్షకు కూర్చుంటాం..
- గిరిజన కుటుంబాలను ఐటీడీఏలో చేర్చాలి : సిపిఐ

టీ మీడియా, మార్చి 12, మహానంది:

మహానంది మండలం అబ్బిపురం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న 42 కుటుంబాల గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టాలిచ్చిన వీధి రోడ్లు, వీధి కాలువలు, వీధిలైట్లు పక్కా గృహాలు, లాంటి మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, ప్రభుత్వ యంత్రాంగం గిరిజనులను ఐటీడీఏ లో చేర్పించి, మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,గిరిజనుల పట్ల,గిరిజన సంక్షేమమే మా పాలనాని గొప్పలు చెప్పుకుంటున్నారని, దశాబ్దాలు గడుస్తున్నా మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామ గిరిజనులు పూరి గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు. శ్రీశైలం నియోజవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి, గడపగడపకు పేరు మీద గిరిజన కాలనీ సందర్శించినప్పుడు, గిరిజనులు పడుతున్న ఇబ్బందులను బాధలను కళ్ళతో చూసి వారికి, ఐటీడీఏలో చేర్పిస్తానని, ఇండ్ల నిర్మాణమం, రోడ్డు నిర్మాణం, వీధి కాలువలు లాంటి అనేక హామీలు ఇచ్చి, సంవత్సరం గడుస్తున్న నేటి వరకు పట్టించుకోకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ యంత్రాంగం,గిరిజన కాలనీ సందర్శించి, ఐటీడీఏలో చేర్పించి, మౌలిక వసతులు కల్పించకపోతే, ఎంపీడీవో కార్యాలయం ఎదుట 42 గిరిజన కుటుంబాలు, అమరణ నిరాహార దీక్షకు కూర్చొని, గ్రామ సమస్య పరిష్కరించేంత వరకు ఉద్యమాలు ఆపేదెలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,సిపిఐ లక్ష్మీ దేవమ్మ,నాగమ్మ, లక్ష్మయ్య, ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, నరసింహుడు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి తలేత్తకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

టీ మీడియా, మార్చి 12,గద్వాల :

వేసవిలో నీటి ఎద్దడి తలేత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం గద్వాల్ పరిధిలోని గోనుపాడు గ్రామంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేసవిలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. నీరు వృధా కాకుండా చూడాలని, ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని సూచించారు. లీకేజీలు లేకుండా చూసుకోవాలని, తెలిపారు. ఈ సందర్భంగా త్రాగు నీరు, బల్క్ వాటర్ సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయితి కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన ఏడు రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్మోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈ లు, ఏఈ లు, ఎం.పి.డి. ఓ. ఉమాదేవి, గ్రామ ప్రత్యేక అధికారి శివకుమార్, ఎం పి ఓ చెన్నయ్య, గ్రామ కార్యదర్శి సాలేహ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, మార్చి 12, రేవల్లి :

ఎమ్మెల్యే అభయ హస్తం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. రేవల్లి మండల కేంద్రములో బొందలపల్లి కుర్వ కర్రయ్య (50) మృతి చెందారు. ఈ విషయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఉమ్మడి గోపాల్ పెట్ట, రేవల్లి మండలాల ఇన్చార్జి మంద సత్యశీలా రెడ్డి కి తెలిపారు. వారు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి సోమవారం మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, సురేష్ యాదవ్, రాములు, బాల్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య, రాజయ్య,. వెంకటస్వామి, బాలరాజు, నాగశేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

టీ మీడియా, మార్చి 12, రేవల్లి :

భద్రాచలం భారీ బహిరంగ సభలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి పేదవాడు కాలి స్థలం ఉన్నవాళ్లు ఇల్లు నిర్మించుకోవచ్చు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదలు ఇల్లు లేకుండా చాలా ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వనపర్తి జిల్లా, రేవల్లి మండలం, కేశంపెట్ట గ్రామ వాసులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు బాధపెల్లి సురేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగ శేషు యాదవ్, వెంకటయ్య గౌడ్, బంకల నరసింహ, రమేష్, నరేష్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మితో కళకళలాడుతున్న ఆర్టీసీ

- మంత్రి పొన్నం

టీ మీడియా, మార్చి 12, హైదరాబాద్:

మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ కళకళలాడుతున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 100 శాతం ఆక్యుపెన్సితో ముందుకు వెళ్తున్నదని చెప్పారు. త్వరలోనే నష్టాల నుంచి బయటపడతామని, పాత బకాయిలు కూడా తీర్చుకుంటామని తెలిపారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మహాలక్ష్మిలో మొదటిసారి ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఆర్టీసీ అంటేనే పేద ప్రజలు ప్రయాణించే బస్సు అని తెలిపారు.ఆర్టీసీ సమస్యలను పరిష్కరించి సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వెల్లడించారు. ఆర్టీసి సిబ్బంది కష్టపడుతున్నారని చెప్పారు. ఇప్పటికే కారుణ్య నియామకాలు చేపట్టామని, త్వరలో మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 12, పటాన్చెరు :

పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం పరిధిలోని అండూర్, జంగం పేట-వావిలాల గ్రామాల సరిహద్దులో కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

జాతీయ కుష్టి వ్యాది నిర్మూలన సదస్సు ఇంటింటికి సర్వే

- డా. శ్రావణ్ కుమార్

టీ మీడియా, మార్చి 12, వెల్గటూర్ :

వెల్గటూర్ మండలంలోని కిషనరావు పేట గ్రామంలో డా. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాది నిర్మూలన అవగాహన సదస్సు ఇంటింటికి సర్వే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ వ్యాది గ్రహస్థులు తెల్ల మచ్చలు వుండి దాని పైన వెంట్రుకలు లేక పోవడం స్పర్శ లేక పోవడం లాంటిది జరిగినప్పుడు వ్యాది నిర్ధారణ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు వైద్య బృందానికి సహకరించాలని, అనుమానం వున్నా ప్రతి ఒక్కరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టెస్టు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలొ ఆశవర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఎమ్మెల్యేకు వినతి

- వాల్మీకులను విస్మరించిన నిరంజన్ రెడ్డి అందుకే ఓటమి

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగుల బొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వాల్మీకులు వినతిపత్రం ఇచ్చాము. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తరుణంలో వాల్మీకుల ఓట్ల కొరకు మళ్లీ మహర్షి విగ్రహం గుర్తుకొచ్చి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహం అని వాల్మీకిల మోసపూరిత భూమి పూజ చేశారు మాజీ మంత్రి బీసీల అగ్రహానికి గురై గుణపాఠం చెప్పడం జరిగింది.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి :

వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో వృధాగా పడి ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం శాసనసభ్యులు మెగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మెఘ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తానే దగ్గరుండి స్వయంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే ఏదైతే వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ ఉందో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మరియు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు నల్లబోతుల రవి నాయుడు, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రవి నాయుడు, వాల్మీకి సంఘం పట్టణ కార్యదర్శి మండ్ల రాఘవేంద్ర, సింగోటం నాయుడు, విష్ణు నాయుడు, గణేష్ రవి, వాల్మీకి నాయకులు తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీని ఆయన సందర్శించారు. కాలనీ మొత్తం తిరిగి సమస్యలను, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంచినీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంక్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మంచినీటి సౌకర్యం లేక చాలామంది డబుల్ బెడ్రూం ఇండ్లలోకి రావడం లేదని, నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమైతే లబ్ధిదారులందరూ ఇక్కడ నివాసం ఉంటారని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఆయన ఈ పనులు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ను ఇక్కడికి తీసుకొచ్చి ఈ సమస్యలను వారి దృష్టికి తెస్తానన్నారు. చిన్నారెడ్డి వనపర్తికి వచ్చిన వెంటనే సమయం తీసుకుని కలెక్టర్ తో పాటు ఈ కాలనీని సందర్శిస్తామని చెప్పారు. చాలా సమస్యలు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయని వారు వస్తేనే వెంటనే పరిష్కారం అవుతాయని చెప్పారు. దీంతోపాటు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా చేసే విధానంపై కమిషనర్ తో మాట్లాడుతానని, ప్రస్తుతం 3 బోర్లు ఉన్నాయని, ఆ బోర్లకు మోటర్లు బిగించి నీటి సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం అందజేసిన నాయకులు

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ముమ్మలపల్లి ఎడవల్లి సరోజ. మన్యం సరోజ కు క్యాన్సర్ అనే వ్యాధితో బాధపడుతుంది. సరోజ మన్యం ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు ఇద్దరమ్మాయిలు ఒక కుమారుడు అయితే వీరు నిరుపేద కుటుంబం కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. ఈ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వనపర్తి బేడ బుడగ జంగం యువ నాయకులు సిరువాటి మురళి, విభూతి చంద్రయ్య, సిరువాటి కృష్ణయ్య, అశ్వ వెంకటేష్, సిరువాటి శంకర్ వీళ్ళ ఆధ్వర్యంలో 5000/- రూపాయలు 25 కేజీల బియ్యం ప్యాకెట్, 2. కేజీల కందిపప్పు,5 లీటర్ల నూనె, అందజేయడం జరిగింది.

విద్యార్థులకు పరీక్ష పాడ్స్ వితరణ

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

పెబ్బేరు పట్టణ కేంద్రంలో టి ఎస్ మోడల్ స్కూల్లో ఆఫ్రోజ్ యువసేన ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 100 పరీక్షల ప్యాడ్స్ లను పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేయసిన రజినీ సాయి చంద్, ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ చేతులు మీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల ముఖ్యం ప్రయత్నమే విజయానికి తొలిమెట్టు పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చు కోవటమే కాకుండా తోటి చిన్నారులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, జాయింట్ సెక్రటరీ అమెర్, ఆఫ్రోజ్ యువసేన నాయకులు సమీర్, జయరాజ్ సలాం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాయిస్ ఫాతిమా, పిఈటి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్‌లో ఎన్ఐఏ సోదాలు

టి మీడియా, మార్చి 12 ,ఢిల్లీ:

ఖలిస్తానీ ఉగ్రవాదులతో లోకల్ గ్యాంగ్‌స్టర్లకు సంబంధాల కేసులో పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్‌లోని 30 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏక కాలంలో తనిఖీలు నిర్వహిస్తోంది. ఇవాళ తెల్లవారుజాము నుంచే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా రాష్ట్రాలకు చెందిన పోలీసు బృందాలు ఈ భారీ ఆపరేషన్‌లో భాగం అయ్యాయి. ఉగ్రవాదం కేసు విచారణలో భాగంగా అనుమానిత నివాసాల్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఘనంగా పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ చర్ల పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పరమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో పురవీధుల్లో అంగరంగ వైభవంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తేరు(ప్రభ)ను జాతర మైదానంలో తేరుని లాగారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజ్, రవి కుమార్ యాదవ్, (టిఆర్ఎస్)మండల నాయకులు కౌన్సిలర్స్ అశ్విన్ కుమార్, మండ్ల రామకృష్ణ, మహేశ్వరి, గడ్డమీది శ్రీనివాసులు, మోసిన్, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కు బయలుదేరిన భాజపా నాయకులు

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో భాజపా నాయకులు హైదరాబాదు ఎల్బీ స్టేడిసయంలో జరిగే బూత్ అధ్యక్షుల "విజయసంకల్ప" సమ్మేళనకు బస్సులో బయలుదేరిన నాయకులు "విజయ సంకల్ప "సమ్మేళనకు అమిత్ షా కేంద్ర హెూంశాఖ మంత్రి హాజరు కానున్నారు. పార్లమెంట్ ఎన్నికలు రానున్న వేళ ప్రతి ఒక్కరూ బూత్ అధ్యక్షుల ప్రత్యామ్నాయాలు తెలపడానికి విజయ దిశలో పని చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు సూచనలు సలహాలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో భాజపా జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరు విజయ దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు యువమోర్చా నాయకులు అశ్విన్ కుమార్ ఫ్లోర్ లీడర్, ఆనంద్, మండ్ల సూరి, తంబలి విజయ్, రేచింతల శ్రీనివాసులు, వెంకట్ రాములు, బాలకృష్ణ (మిట్ట), తంబలి వెంకటేష్, మొబైల్ బాలు, నరసింహారెడ్డి శ్యామ్, రవీందర్ పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు సాయం

టీ మీడియా, మార్చి 12, గోదావరిఖని :

రామగుండం కార్పొరేషన్ పరిధి 32 వ డివిజన్ ఎల్బీనగర్ కు చెందిన కోమల అనే మహిళ భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ కష్టంగా మారడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్న విషయం తెలుసుకుని మంగళవారం కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నాగండ్ల రవికుమార్ ఆ మహిళ ఇంటికి వెళ్లి సాయం అందించారు. తక్షణ సాయం 25 కిలోల బియ్యం అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఆ మహిళ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ మహిళకు ఏదైనా జీవనోపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సలహాదారులు లక్ష్మీనరసయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి లత లెక్చరర్ కిరణ్ కుమార్, రోహిత్, రితిక్, సది,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా దేవన్న

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్

సోదర భావంతో వేడుకలు :ఎస్సై దిలీప్

- మండల ముస్లిం కమిటీ తో సమావేశం
- ఎస్సైను సన్మానించిన ముస్లిం కమిటీ సభ్యులు

టీ మీడియా, మార్చి 12, కొత్తగుడ:

సోదర భావంతో వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై దిలీప్ అన్నారు.మంగళవారం కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో మండల ముస్లీమ్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముందుగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ...రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తోందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ఆనందంతో.. సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని నెల రోజుల పాటు రంజాన్ వేడుకలకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎవరిని ఇబ్బంది కలిగించకుండా ఈ నెల రోజులు నిర్వహించుకునే కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడ పోలీస్ స్టేషన్ కు బదిలీల్లో నూతనంగా విచ్చేసిన ఎస్సై దిలీప్ ను కొత్తగూడ మండల ముస్లీమ్ మైనారిటీ, మజీద్ ఏ అర్ఖాత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఈసందర్భంగా అధ్యక్షులు అజ్మీర్ మాట్లాడుతూ...రంజాన్ వేడుకలను కుల మతాలకు అతీతంగా వేడుకలను నిర్వహించుకుంటారని భక్తి శ్రద్ధలతో నెల రోజుల పాటు జరిగే ఉపవాస దీక్షలలో సాయంత్రం దీక్ష విరమణ ఇఫ్తార్ విందులకు బేదాభిప్రాయం లేకుండా హిందూ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హిందు ముస్లిం అంతా కలసి వేడుకలను నిర్వహించుకొని అలై బలై ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మత గురువు ముద్దసిర్,మజీద్ ముఖ్య సలహాదారులు వేంపల్లి యాకుబ్ పాషా, ఎక్స్ వార్డు సభ్యులు యాకుబ్, మౌలానా, యాకుబ్ పాషా,ఖాజా మియా,సర్వర్, ఆఫ్జాల్,సద్దాం, అంజాద్, పాషా,అక్బర్ ఎజాజ్, కానిస్టేబుల్ లు కిషోర్, భరత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 12, పటాన్చెరు :

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పారగాన్ పాలిమర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపని వారి సి.ఎస్.ఆర్ ఫండ్ 1కోటి 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేద విద్యార్థుల కొరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ, మార్క్స్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంగళవారం గౌరవ శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రారంభించడం జరిగింది. వారితో పాటు మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, బండ్లగూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని - విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

74 పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

- అనహర్హులకు ఉద్యోగాలు

టీ మీడియా మార్చి 12, గోదావరిఖని:

రామగుండం వైద్య కళాశాలలో అనహర్హులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. వైద్య కళాశాలలో 74 పోస్టులకు సంబంధించి ఉద్యోగ అభ్యర్థుల నుంచి మెరిట్, అనుభవం లేకుండానే కేవలం అధికార పార్టీ నేతలు, కళాశాల ప్రిన్సిపల్ అండదండలతోనే ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. 74 పోస్టులను ఏ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేశారని, అధికార పార్టీల అండలతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలు అందజేయాలని డిమాండ్ చేశారు.అర్హత లేకున్నా సంబంధిత పోస్టులను అనుభవం లేని వారికి అందజేశారన్నారు. వారధి ద్వారా ఎంపికైన అర్హులందరికీ ఉద్యోగాలు ఇవ్వకుండా కేవలం పైరవీల ద్వారా వచ్చిన వారికే ఉద్యోగాలు రావడం తీవ్ర అసహనానికి గురయ్యారు. ప్రతిభ గల అభ్యర్థులకు ఉద్యోగాలు రాకపోవడంతో తీవ్ర ఆవేదన గురయ్యారని, ఇటువంటి అవినీతి చర్యలకు పాల్పడిన ప్రిన్సిపల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ

టీ మీడియా, మార్చి 12, మహానంది:

మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన కొత్త పైప్ లైన్లు, ఇంటింటికీ కొళాయి పనులను మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బుడ్డారెడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శేఖర్ రెడ్డి, కందుల రాంభూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతం...

గర్విస్తున్నామన్న ప్రధాని మోదీ

టీ మీడియా, మార్చి 12,శ్రీహరికోట:

భారత్ రక్షణ రంగ చరిత్రలో మరో అరుదైన ఘట్టం ఇవాళ ఆవిష్కృతమైంది. అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. ఈ క్షిపణిని పూర్తి దేశీ యంగా అభివృద్ధి చేశారు. దీన్ని మొదటిసారిగా గాల్లో కి పంపగా, అంచనా లను అందుకుంటూ డీఆర్డీవో శాస్త్రవేత్తలను ఆనందో త్సాహాలకు గురిచేసింది. ఈ ప్రాజెక్టుకు మిషన్ దివ్యా స్త్రగా నామకరణం చేశారు. అగ్ని-5 క్షిపణిలో మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ ఎంట్రీ వెహికల్- ఎం ఐ ఆర్ వి టెక్నాలజీ వినియోగించారు.టెక్నాలజీతో రూపొందించిన క్షిపణిని ఒక్కసారి ప్రయోగించాక... అందులోని వార్ హెడ్ పలు విభాగాలుగా విడిపోయి, అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. మొట్టమొదటి ప్రయోగం విజయవంతమైన నేప థ్యంలో ప్రధాని మోడీ.. సైంటిస్టులను అభినందించారు. ది డి ఆర్ డి ఓ శాస్త్రవేత్తలు చేపట్టిన మిషన్ దివ్యాస్త్ర పట్ల గర్విస్తున్నానని మోడీ ట్వీట్ చేశారు.

బెట్టింగ్‌ల కోసం రూ.15కోట్లు అప్పులు

ప్రభుత్వ నిధులు వాడేసిన మిషన్ భగీరథ ఏఈ

టీ మీడియా, మార్చి 12, కీసర : ఆన్‌లైన్ గేమ్స్, రమ్మీలాంటి పలు బెట్టింగ్ గేమ్స్‌లకు బానిసై సుమారు రూ.15 కోట్ల వరకు అప్పులు చేశాడు. డబ్బుల చెల్లింపులకు తగిన పనులు ఇప్పిస్తానని నమ్మించి కాంట్రాక్టర్ల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకొన్నాడు. అతని వ్యవహారం ఉన్నతాధికారులకు తెలిసి గుట్టుగా ఆరు నెలల క్రితం సస్పెండ్ చేశారు. అతనికి సహకరించిన అదే శాఖలో పని చేసే ఓ అధికారిని సైతం సస్పెండ్ అయ్యాడు.

అంతా దందానే

కీసర మండలం మిషన్ భగీరథ ఏఈగా పని చేసే రాహుల్ కాంట్రాక్టర్లకు పనులు ఇప్పిస్తానని నమ్మించి దాదాపు 37 మంది నుంచి సుమారుగా రూ.15కోట్లకు పైగా డబ్బులు తీసుకున్నాడు. బాధితులు అతనిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో అతనిపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా పరారీలో ఉన్న అతను సోమవారం పరాయి దేశం పారిపోతుండగా దిల్లీ విమానాశ్రయంలో పోలీసులకు దొరికిపోయాడు. అతన్ని సోమవారం రాత్రి కీసర పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిస్తున్నారు. రాహుల్ భార్య, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ ఉద్యోగులే. వాళ్లు కొందరికి మాట ఇచ్చినా డబ్బు మాత్రం ఇవ్వడం లేదని బాధితులు పోలీసులకు తెలిపారు.

ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

టి మీడియా, మార్చి 12 హైదరాబాద్:

టీస్ఆర్టీసీలో కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం ఏర్పాటుతో ఆలయా క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు

- అధికారుల సమన్వయంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం
- మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు
- ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

టీ మీడియా, మార్చి 12, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయినందున ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం దేవస్థాన కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. ఆలయానికి సమీపంలో కొత్తగా భక్తుల వాహనాల కోసం పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసినందుకు, ఈ సంవత్సరం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో దర్శనం సేవ టికెట్ల ద్వారా, ప్రసాదాల ద్వారా మొత్తం 58 లక్షలు దేవస్థానానికి ఆదాయం వచ్చినట్లుగా తెలిపారు. గత సంవత్సరం 55 లక్షలు రాగా ఈ సంవత్సరం మూడు లక్షలు 58 లక్షలు ఆలయానికి ఆదాయం వచ్చినట్లుగా తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, బిస్కెట్స్ వంటివి దాతలు సహకారంతో సకాలంలో అందజేశామన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా అన్ని కుల సంఘాల వారు రుచికరంగా అందజేశారన్నారు. భక్తులకు బ్రహ్మోత్సవాలలో త్రాగునీరు, పారిశుద్ధం సమస్యలు లేకుండా మహానంది మండలం పంచాయతీ శాఖ, నంద్యాల మున్సిపల్ మున్సిపాలిటీ వారు చక్కగా విదులు నిర్వహించారు అన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేలాదిమంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ వారు 80 మందితో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశారన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంలో కృషిచేసిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, మా ఆలయ సిబ్బందికి, మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దాతల సహకారంతో అన్ని పూజా కార్యక్రమాలు, వేద పండితుల పూజా విధానంతో బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులకు, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులందరికీ ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు మధు,వెంకటేశ్వర్లు, వేద పండితులు రవిశంకర అవధాని, తదితరులు పాల్గొన్నారు.

ధరణి పై యిచ్చిన దరఖాస్తులను క్షేత్ర పరిశీలన జరపాలి

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

జిల్లా సర్వేయర్ల సమావేశంలో సర్వేయర్ అధికారి శ్రీరామ్, వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం జిల్లా సర్వే కార్యాలయంలో అన్ని మండలాల సర్వేయర్ల చే సర్వే పనుల పైన సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో, మండల్లాల్లో కొందరు రైతులు, తమ, తమ, బాగాలను కొలతలు చేసి చూపించాలని, కోరుతున్నారని కేవలం పాస్బుక్ ల ఆధారం పై భూమిని చూపాలని మొఖా పై కాస్తూ లో ఉండరని, అలాంటివి దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని సర్వేయర్లు అధికారి దృష్టికి తీస్కొని వచ్చారు. ఈ విషయంలో సర్వే అధికారి వివరిస్తూ డిపార్ట్మెంట్ లోని రూల్ ప్రకారంగా ఆయా సర్వే నెంబర్ల, భూ, కొలతలు, మాత్రమే మన వద్ద ఉంటాయాని, నక్షా ప్రకారం, ఆయా నుంబర్ల హద్దు రాళ్లు పోయినచో వాటిని తిరిగి, హద్దులను గుర్తించి,పాతించ గలమణి తెలిపారు. భాగం కొలతలకు సంబంధించి, ఆయా సర్వే నెంబర్ల లోని పట్టేదార్ల అంగీకారం ఉంటే భాగలు చేయుటకు వీలు ఉంటదని లేనిచో చట్టపరమైన యిబ్బందులు కల్గుతాయని తెలిపారు. ఆయా మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ భూములు ఎలాంటి ఆక్రమనలకు గురి కాకుండా కాపడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించాలని ప్రభుత్వ అవసరలకు ఉపయోగ పడే ఈ ప్రభుత్వ భూములను గుర్తించి తహసీల్దార్లకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, నిర్మలబాయి, పెన్నయ్య ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం టీఎన్ జీవోఎస్ డైరీని ఆవిష్కరించారు.

ఎస్బిఐ ప్రజల బ్యాంకా, బిజెపి ప్రభుత్వ బ్యాంకా

టీ మీడియా, మార్చి 12, గోదావరిఖని:

ఎస్బిఐ ప్రజల బ్యాంక్ అని ప్రభుత్వ బ్యాంకు కాదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని ఎస్బిఐ ముందు నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఎలక్ట్రోరల్ బాండ్లను సుప్రీంకోర్టు తక్షణమే బహిర్గతం చేయాలన్న గౌరవ న్యాయస్థానం మాటలు ఎస్బిఐ బ్యాంక్ ధిక్కరించడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎస్బిఐ బ్యాంకు ప్రజల బ్యాంకు అని ఇది బిజెపి బ్యాంకు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను గుప్పెట్లో పెట్టుకున్న బిజెపి ప్రభుత్వం ఇప్పుడు బ్యాంకులను కూడా తన దగ్గర పెట్టుకుందన్నారు. బిజెపి ప్రభుత్వం యొక్క అవినీతి అక్రమ సంపాదనను కాపాడేందుకే ఎస్బిఐ పనిచేస్తుందా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వానికి అనేక సంస్థలతో పాటు వివిధ మార్గాలలో వచ్చిన ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాల లెక్కలను తెలుపాలని గౌరవ సుప్రీంకోర్టు న్యాయస్థానం ఎస్బిఐ బ్యాంకుకు ఆదేశాలు జారీ చేసిన ప్పటికి వాటిని బహిర్గతం చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పల్లె నుండి పట్టణం వరకు అంతా బీజేపీ ప్రభుత్వ హయంలోనే డిజిటల్ ఇండియా గా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వంలో సుప్రీంకోర్టు అడిగిన వివరాలకు క్షణాల్లో కంప్యూటర్ నుండి కోర్టుకు సమర్పించవచ్చు కానీ బ్యాంకు చైర్మన్ గౌరవ న్యాయస్థానాన్ని నాలుగు నెలల సమయం అడగటాన్ని వారు తప్పుపట్టారు. కాబట్టి ఎస్బిఐ బ్యాంకు వారు బిజెపి ప్రభుత్వం తో లాలూచీ పడటం మానేసి వెంటనే ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమారస్వామి, మహేశ్వరి, నాయకుడు లక్ష్మారెడ్డి, సాగర్, రాజకుమార్,సురేష్, క్రాంతి, భాగ్య, పీర్ మహమ్మద్, లావణ్య, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోసకారి జర్నలిస్టు సంఘాల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

- అంబటి స్వామి వనపర్తి జిల్లా ప్రేస్ క్లబ్ అధ్యక్షులు

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

మోసకారి జర్నలిస్టు సంఘాల నాయకులను నమ్మి మరో సారి మోసపోవద్దని వనపర్తి జిల్లా ప్రేస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘం భవనంలో వనపర్తి జిల్లా ప్రేస్ క్లబ్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ తర్వాత వనపర్తి జిల్లా ప్రేస్ క్లబ్ కమిటీ ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. వనపర్తిలో ఉన్న మూడు జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ ను మరుగున పడేశారన్నారు. యూనియన్ల ముసుగులో బరితెగించి తోటి విలేకర్లకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడుతే తమ పెత్తనం, ఆదిత్యం కొల్పోవాల్సి వస్తుందని కుట్ర ధోరణి తో వ్యవహరించారని ఆయన చెప్పారు. యూనియన్ల నాయకులు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా స్వంత ప్రయోజనాల కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి భజనలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు అని ఆయన వెల్లడించారు . ఏ జర్నలిస్టులైన యూనియన్ నాయకుల ప్రశ్నిస్తే వారికి అక్రిడిటేషన్ రాకుండా చేయడం,పత్రిక పరంగా ఇబ్బందులకు గురి చేయడం వారి నైజన్నారు. ఇటీవల జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో నిజమైన జర్నలిస్టు లకు అన్యాయం చేశారన్నారు. అర్హత లేని వారికి ప్లాట్లను ధారాదత్తం చేశారని ఆయన చెప్పారు. మూడు యూనియన్ల నాయకులు బద్ద శత్రువులు గా ఉన్న వారు జర్నలిస్టు ల ప్లాట్ల పంపిణీ విషయంలో అందరు ఒక్కటై నిజమైన జర్నలిస్టు లకు ప్లాట్లు రాకుండా చేశారన్నారు . వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని ఇద్దరు వ్యక్తులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కొందరు ఏకమై హైదరాబాద్ లో ఒక ఖరీదైన హోటల్ ల్లో రూం అద్దెకు తీసుకుని జర్నలిస్టుల ప్లాట్ల స్థలాల సర్టిఫికెట్లు పంచుకుని ఇతరులకు అమ్మేసే ప్రయత్నం చేశారని ఆయన చెప్పారు. అయితే అదే కాలంలో అసెంబ్లీ ఎన్నికలు రావడం అధికార పార్టీ మారిపోవడంతో వీరి బండారం ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని ఆయన చెప్పారు. ఇంత కాలం సంఘాల నాయకుల అరాచకాలను భరించిన జర్నలిస్టు లు అందరు ఒక్కతాటిపైకి వచ్చి ప్రెస్ క్లబ్ కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికి కొంత మంది జర్నలిస్టు లను తమ అదుపాజ్ఞాలో ఉంచుకునే ప్రయత్నం లో యూనియన్ నాయకులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అవకాశవాద,అవినీతి పరులైన యూనియన్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. యూనియన్ నాయకులు తమ ఉనికి కోల్పోతుందనే భయంతో ఇప్పటి కి కొంత మంది జర్నలిస్టులను తప్పు తోవ పట్టిస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా సోదర జర్నలిస్టు లు అవకాశ వాదా యూనియన్ నాయకుల మాటలు నమ్మవద్దని కోరుచున్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టు ల సమస్యలను కలసి కట్టుగా పరిష్కరించుకోవడం కోసం కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ నాయకులు వర్కింగ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ : 1. అధ్యక్షుడు అంబటి సామన్న, 2. ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్ 3. కోశాధికారి 4. రామకృష్ణారెడ్డి

ఉపాధ్యక్షులు : 1. రవి శంకర్ గౌడ్ 2. రవి ప్రసాద్ 3. సంతోష్ కుమార్ యాదవ్ 4. కే హుస్సేన్, 5. ఆంజనేయులు యాదవ్

కార్యదర్శిలు : 1.కడమంచి శేఖర్ 2.సాయిరాం, 3) నాకొండ యాదవ్ 4). అశోక్ గౌడ్

సహాయ కార్యదర్శులు :,1) ప్రవీణ్ కుమార్ 2) ఎం ఏ. అలీమ్ 3). కే గోపాల్

సలహాదారులు :,1) లింగన్ గౌడ్ 2) దశరథం, 3) పూరి సురేష్ 4) భక్త రాజు

ప్రచార కార్యదర్శిలు : 1) డి శ్రీనాథ్ 2) ముంత రవి, 3) గుజ్జుల స్వామి

కమిటీ సభ్యులు : 1. గంధం రవికుమార్ 2. నరసింహ రాజు 3. ఏ. బాలరాజు 4. కృష్ణయ్య 5. లక్ష్మీనారాయణ 6. ఎండి ఖలీల్ 7. వేణుగోపాల్, 8. మనోహర్ 9. జి బిసన్న

సోషల్ మీడియా : 1. ఎం అరుణ్ కుమార్ 2. విష్ణు, 3. టి మహేష్. వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి గా డి. శ్రీనాథ్ లను ఎన్నుకోవడం జరిగింది.

రైల్వే స్టేషన్ పునరుద్ధరణ ప్రారంభాన్ని పర్చువల్ వీక్షణ

టీ మీడియా, మార్చి 12, గోదావరిఖని :

పలు రైల్వేస్టేషన్ల పునరుద్ధరణ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి పర్చువల్ కార్యక్రమం ద్వారా వీక్షించారు. అనంతరం రైల్వే అధికారులు కందుల సంధ్యారాణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బసవరాజు డివిజనల్ రైల్వే మేనేజర్ బ్రతేష్ కుమార్, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, బుకింగ్ స్టాఫ్ వాణి, ఆల్ డివిజనల్ ఆఫీసర్స్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, బిజెపి నాయకులు గాండ్ల ధర్మపురి, సతీష్, తోట కుమారస్వామి, రాజు,సురేష్, వినయ్ కుమార్,సైదులు, పిడుగు విజయ్, పవన్ సింగ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిది

- ఏఐసీసీ కార్యదర్శి, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డా. సంపత్ కుమార్
- ఏఐపిసి కోఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి
- వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్

టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి పట్టణ కేంద్రంలో నిర్వహించిన రేవంతన్నకు దండుగా ప్రజాపాలనకు అండగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్, చారకొండ వెంకటేష్, కే రాము బృందానికి ఘనంగా స్వాగతం పలికిన వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. భగీరథ విగ్రహం నుంచి పాదయాత్రగా బయలుదేరి రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి అక్కడ ఏర్పాటు చేసిన సభకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించగా సభను ఉద్దేశించి వక్తలు మాట్లాడడం జరిగింది. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచిపోయినందునే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాపాలనతో ముందుకు తీసుకెళ్తామని ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని చివరి గ్యారెంటీ కూడా అతి త్వరలో పూర్తి చేస్తామని డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రా